విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 14, అక్టోబర్ -2025 8 పేజీలు

కడప అన్ని విధాల అభివృద్ధి : ఎమ్మెల్యే మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ఓంశాంతి నగర్ 17వ రోడ్డుతో పాటు ప్రకాశ్‌నగర్ విశ్వ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల నగరం వెనకబడిందని కూటమి ప్రభుత్వంలో వాటన్నింటినీ సరిచేసి నగర అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. ఇప్పటికే నగరంలోని లా కాలేజ్ షామిరియా దర్గా వద్ద నిర్మిస్తున్న వంతెనలను ఎప్పటికప్పుడు శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షిస్తున్నారని వాటికి అవసరమైన వనరులను సమకూర్చేందుకు సీఎం చంద్రబాబు వద్దకెళ్లి ప్రత్యేక జీవో తీసుకొచ్చి అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ ఇంచార్జ్ చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్, చక్రి, సూర్య, శ్రీనాథ్, దామోదర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉదయ్, దివాకర్, అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు స్థానిక పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొని అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు.

సమస్యలకు నాణ్యమైన పరిష్కారం

కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి

2లో

కడప రిమ్స్‌లో పేషెంట్ల ఆర్తనాదం..వృద్ధుల కన్నీళ్లు, యాజమాన్యం నిర్లక్షం..!

◆రోగుల కష్టాల కేంద్రమైన కడప రిమ్స్ ఆసుపత్రి

◆వైద్యం కోసం ఆశగా వచ్చే ప్రజలకు అవస్థలు

విశాలాంధ్ర-కడప : ఉదయం సూర్యుడు ఉదయించే సమయానికే రిమ్స్ గేటు ముందు లైన్లు మొదలవుతాయి. వృద్ధులు, బీపీ - షుగర్ బాధితులు, బలహీనంగా ఉన్న మహిళలు ఎక్స్‌రే టోకెన్ కోసం గంటల తరబడి క్యూలో నిలబడి ఉంటారు. ఒక చెక్క కుర్చీ అయినా కూర్చోవడానికి దొరకదు.చెమటలు చిందిస్తూ, కాళ్లు వణుకుతూ, గోడను ఆశ్రయించుకుంటూ క్యూలో నిలబడి ఉండే పేషెంట్ల దృశ్యం కడుపు మాడేలా ఉంటుంది. ఒక వృద్ధురాలు కన్నీటి కళ్లతో బిడ్డా, నా కాళ్లు నడవడం లేదు. కూర్చోవడానికి చోటు లేదు. ఒక టోకెన్ కోసం రెండు గంటలు క్యూలో నిలబడ్డా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఎక్స్‌రే టోకెన్ రాసేది ఒక్క సిబ్బంది మాత్రమే కావడంతో ఆయన చాలా మంది అరిచే, తొందర పెట్టే తీరుతో పని చేస్తున్నట్లు రోగులు చెబుతున్నారు. ఇంకా ఇద్దరిని ఆ పనిలో పెట్టాలని కోరితే, "ఇది నా పని కాదు" అనే సమాధానమే వస్తుంది అంటున్నారు. వైద్యసేవ అనే పవిత్ర వృత్తి మానవత్వం కోల్పోతే, అది యంత్రంలా మారి పోతుంది.. ఇదే పరిస్థితి ఇప్పుడు కడప రిమ్స్‌లో కనిపిస్తోంది. నాన్నకు బీపీ ఉంది. నడవలేరు. కానీ టోకెన్ తీసుకోవాలంటే క్యూలో నిలబడాల్సిందే అంటున్నారు. ఇక్కడ కుర్చీ లేదు, నీరు లేదు, కనీసం ఫ్యాన్ కూడా లేదు. ఇది ఆసుపత్రా కాదు, శిక్షా శిబిరంలా ఉందనీ ఒక యువకుడు అంటున్నాడు

ఓపి విభాగంలోనూ ఇదే దృశ్యం.

చికిత్సకోసం వచ్చిన పేషెంట్లు నేలమీద కూర్చున్నారు. కొందరు రోడ్డు పక్క గోడకు ఆనుకుని తల వంచి విశ్రాంతి తీసుకుంటున్నారు. కానీ యాజమాన్యం మాత్రం ఈ దృశ్యాల పట్ల కళ్లుమూసి కూర్చుంది. ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా గమనించాలనీ, రిమ్స్‌లో తక్షణ సిబ్బంది నియామకం జరగాలి. వృద్ధులకు, అనారోగ్యులతో ఉన్నవారికి కూర్చునే వసతులు, నీరు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా పోతుగుంట

విశాలాంధ్ర-రాజంపేట: శ్రీశైలం దేవస్థానం ఈ.వో శ్రీనివాసరావు, ఏ.ఈ ఓ చంద్రశేఖర్ రెడ్డి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం నిర్వహించి అనంతరం శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ గా రాజంపేటకు చెందిన పోతుగుంట రమేష్ నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మాతంగి పీఠాధిపతి రవీంద్ర స్వామి, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్, బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం పార్టీ సేవకు పని చేస్తున్న పోతుగుంట రమేష్ నాయుడుకు ఇంతటి గొప్ప

2లో

మద్యం ఆదాయం బాబు మాఫియాకే : జిల్లా అధ్యక్షులు రవీంధ్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రంలో మద్యం సరఫరా విక్రయాలన్ని ఒక మాఫియా వ్యవహారంలో సాగుతున్నాయని వైసీపీ నేత ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రవీంద్ర రెడ్డి మండిపడ్డారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని మద్యం మాఫియా పై ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎక్సేంజ్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందరర్భంగా ఎమ్మెల్సీ పిఆర్,రవీంద్రనాథ్ రెడ్డి, నేత గిరిదర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ప్రభుత్వ దుకాణాలన్నీ మూసివేసిన సీఎం చంద్రబాబు ఆయన మాఫియాకు సంబంధించిన ప్రైవేట్ దుకాణాలను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ఊరురా 70 వేలకు పైగా బెల్ట్ షాపులో నెలకొల్పి పోలీస్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేసి మద్యం దుకాణాలకు వేలం పాట్లు నిర్వహిస్తు,వేలం పాటలు పాడి డబ్బులు వసూలు చేసి మంత్రులకింత ఎమ్మెల్యేల కింద అంటూ మొత్తం డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ను వారి నియంత్రణలోకి తీసుకున్నారన్నారు. ప్రతి నాలుగైదు బాటిల్లలో ఒకటి నకిలీ మద్యాన్ని చేరుస్తూ ప్రాణాలను హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం తయారీలో ఒకవైపు భారీగా దోపిడీ చేస్తూ మరోవైపు అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ పై కోటి సంతకాల సేకరణ

2లో

కల్తీ మద్యం అరికట్టేందుకే ఎక్సైజ్

విశాలాంధ్ర- పులివెందుల : కల్తీ మద్యం అరికట్టేందుకు మా శాఖ కృత నిశ్చయంతో ఉందని, దీనిపై ప్రభుత్వం కూడా దృఢ సంకల్పంతో ఉన్నదని ఎక్స్‌సైజ్ సీఐ చిన్నారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక ఎక్స్ సైజ్ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కల్తీ మద్యం ఉన్నదని వైసీపీకి చెందిన వారు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కల్తీమర్ద్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, దీనిపైన అపోహలు వద్దన్నారు. ప్రభుత్వం దీనిపై ఒక యాప్ దీనిపై తెచ్చిందని, కల్తీ మద్యం విధానానికి ప్రభుత్వం వ్యతిరేకమని, ప్రజలకు నాణ్యమైన మద్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు.

వైవీయూకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ లక్ష్యం

నూతన వీసీగా బెల్లంకొండ రాజశేఖర్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : దేశంలో ఉన్న పన్నెండొందల విశ్వవిద్యాలయాలల నేషనల్ ర్యాంకింగు ఫ్రేమ్ వర్కు (ఎన్ఐఆర్ఎఫ్)లో మొదటి వందలో వు ర్యాంకులో మన విశ్వవిద్యాలయం నిలవాలి. న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడు సొంతం చేసుకోవాలి ఆదిశగా మనమంతా శ్రమిద్దామని యోగివేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతిగా సోమవారం ఆయన వైవీయూ పరిపాలన భవనంలోని తన ఛాంబరులో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య ప ఎత్తా పద్మ, ప్రధానాచార్యులు టి.శ్రీనివాస్, ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, బోధనేతర సిబ్బంది, స్కాలర్లు, విద్యార్థులు నూతన ఉపకుల

2లో

శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా పోతుగుంట

మొదటి పేజీ తరువాయి

అవకాశం రావడం చాలా శుభ పరిణామమని, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి పాటుపడాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా పాలకమండలి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమస్యలకు నాణ్యమైన పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్యం ఆదాయం బాబు మాఫియాకే : జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీనాయకులు నారపరెడ్డి మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పో రెడ్డి మహేశ్వరరెడ్డి, చిన్న కొమర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి , సింగన పల్లె చంద్రశేఖర్ రెడ్డి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైవీయూకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వతికి పుష్పాగుచ్ఛాలు, దుశ్శాలువాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నత విద్యలో సమూల మార్పులను ఆకాంక్షిస్తోందన్నారు. ఆ ప్రయత్నంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేసి విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్లాలని తనను కోరారని ఆ దిశగా శక్తివంచనలేకుండా పనిచేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో 95 మంది రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉన్న విశ్వవిద్యాలయం, అత్యధిక పరిశోధన పత్రాలు, ఎక్కువ ఫోకస్ ఉన్న అధ్యావలు ఇక్కడ ఉన్నారని మీరంతా శ్రమిస్తే ప్రగతికి బ్రేకులుండవన్నారు. అవుట్కం బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబీఈ) విధానంలో ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, పరిశోధకులతో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విశ్వవిద్యాలయ పీజీ కోర్సుల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరగాలని ఆదిశగా ప్రయత్నాలు పెరగాలని, కళాశాలలను సందర్శించాలని, సహజ, సమాజిక మాధ్యమాలను వినియోగించాలని సూచించారు. విశ్వవిద్యాలయానికి నిధుల పరంగా బలోపేతం చేసేందుకు సీఎస్ఆర్ పండ్స్ తెచ్చేందుకు త్రిమెన్ కమిటీని నియమించనున్నామన్నారు. విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య పద్మ మాట్లాడుతూ అత్యున్నత పరిశోధకులు, అకడమీషియన్, పరిపాలకులైన వీసీ వైవీయూకు రావడం వల్ల విశ్వవిద్యాలయ ప్రగతి దిశగా వెళుతుందన్నారు. వీసీ ప్రొఫైల్‌ను ఎంబీఏ విభాగాధిపతి డా.పి.సరిత చదివి వినిపించారు. ఈ సమావేశంలో ప్రధానాచార్యులు టి.శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు చంద్రమతి శంకర్. మూల మల్లికార్జునరెడ్డి, డా. మాదక్క, ముఖీనా బేగం, అధ్యాపకులు. బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై కదం తొక్కిన మహిళాలోకం

విశాలాంధ్ర-రాజంపేట : ములకలచెరువు కల్తీ మద్యం ఘటనపై రాజంపేట వైసిపి మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు సోమవారం ఎక్సైజ్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మిరియాల సురేఖ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్యం షాపులు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియకుండా ఉండేదని, కూటమి ప్రభుత్వంలో పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ప్రతి సందులోనూ నకిలీ మద్యం ఏరులై పారుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏ కుల రాజేశ్వరి రెడ్డి, అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథరెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి శ్రీవాణి, మాజీ డిసిఎంఎస్ చైర్పర్సన్ దండు చంద్రలీల, నందలూరు మండల వైసీపీ అధ్యక్షురాలు పల్లె మాధవి, రాజంపేట మండల అధ్యక్షురాలు రమణమ్మ, రెడ్డి మాసి రమేష్‌నాయుడు, జడ్పీటిసి దాసరి పెంచలయ్య, దండు గోపి, వడ్డే రమణ పాల్గొన్నారు.

ఇసుక మాఫియా లారీల ప్రమాదం నుండి కాపాడండి - సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పెనగలూరు మండలం ఓబిలి గ్రామపంచాయతీలోని గ్రామాల నుండి వెళుతున్న ఇసుక మాఫియా లారీల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,సిపిఐ పెనగలూరు మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ డిమాండ్ చేశారు.దుమ్ము ధూళి వెదజల్లుతున్న ఇసుక మాఫియా లారీలను సోమవారం అడ్డుకొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబిలి గ్రామపంచాయతీలో 300 ఇండ్లు ఉన్నాయి, గ్రామం పక్కనే ఇసుక క్వారీ ఉందన్నారు.ఇసుక క్వారీ నుండి రాత్రి పగలు తేడా లేకుండా కంటిన్యూగా అక్రమంగా ఇసుక మాఫియా చెన్నై బెంగళూరుకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారన్నారు.సిపిఐ నాయకులు ఇసుక క్వారీని పరిశీలించి తహశీల్దార్ డి అమరేశ్వరికి వినతి పత్రం అందజేశారు. సిపిఐ నాయకులు ఈరి లక్ష్మినారాయణ,రేవూరి శంకరయ్య, గ్రామ ప్రజలు షేక్ రసూల్,సలీం,అల్లా బకాష్, సుబ్రమణ్యం, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని రైతుల ఆందోళన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: తాము పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యాలు, కనీస మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు గళమెత్తారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కూటమి ప్రభుత్వంపై కన్నెర్ర చేశారు. జమ్మలమడుగు మండలంలోని పెద్దముడియం, రాజుపాలెం మండలాలకు చెందిన వందలాది మంది రైతులు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు యు.సహదేవరెడ్డి మాట్లాడుతూ రాజోలి జలాశయం నిర్మించి ఆయకట్టును సాగులోకి తీసుకురావాలని మైలవరం ప్రాజెక్టు కింద కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉల్లిరైతులకు కనీసమద్దతు ధర కూడా లభించడం లేదని కూలి కూడా గిట్టుబాటు కాక పొలాల్లోనే ఉల్లిని దున్నేస్తున్నారన్నారు. ఉల్లి పంటకు కర్నూలు జిల్లాలో ఇన్సురెన్స్ సదుపాయం కల్పించి కడప జిల్లాలో కల్పించకపోవడం దారుణమన్నారు. మిర్చి, పత్తి పంటలకు కనీస మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కల్గనీయం: శ్రీనివాసుల రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అప్సర సర్కిల్ వద్ద వర్షాల వల్ల ఎదురవుతున్న ప్రజా సమస్యలపై నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించేందుకు సోమవారం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప నగరంలోని అప్సర సర్కిల్ పరిసర ప్రాంతాల్లో చిన్నపాటి వర్షం కురిసినా తీవ్ర సమస్యలు ఏర్పడుతున్నాయని పలుమార్లు ప్రజలు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు డ్రైనేజ్ సిల్ట్ క్లీనింగ్, వైడెనింగ్ మరియు సర్కిల్ వద్ద నిలిచిపోయిన నీటి సమస్యపై సంబంధిత అధికారులతో చర్చించి, అత్యంత త్వరలోనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పఠాన్ మన్సూర్ అలీ ఖాన్, ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పసుపులేటి గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్, రామ ప్రసాద్ రెడ్డి, 10 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అందూరి రాజ గోపాల్ రెడ్డి, 7వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చిన్నబాబు, 8వ డివిజన్ కార్పొరేటర్ బాల కృష్ణా రెడ్డి,డివిజన్ ఇంచార్జ్ పట్నం వెంకట రమణ, గుర్రం హేమంత్ కుమార్, జనసేన నాయకులు తుంగ రమణయ్య, గడ్డేకుల వెంకట రమణ, ఉంగరాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమీర్ బాబు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ మాజీ టిడిపి ఇన్చార్జి రాష్ట్ర మైనార్టీ నాయకుడు అమీర్ బాబు పుట్టినరోజు వేడుకలు కడపలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ నిరాశ్యుల గృహమైన ప్రేమాలయం నందు ఆమిర్ బాబు పేదలకు పండ్లు, స్వీట్స్‌ను, అలాగే పేదలకు అన్నదానం కార్యక్రమం చేశారు. అనంతరం అమీర్ బాబు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ తెలుగుదేశం పార్టీ నినాదాలు ఆయన తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు ఆయన అభిమానులు కొండ సుబ్బయ్య, ఆమూరు బాల దాసు లు మాట్లాడుతూ అమీర్ బాబు గత 40 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు చేసి అంచలంచలుగా ఎదిగారని కడప నగరంలో తెలుగుదేశం పార్టీ జెండా కట్టేలేని స్థితిలో ఉంటే అమీర్ బాబు హేమ హేమలను కూడా ఎదిరించి తెలుగుదేశం పార్టీ కోసం నిలబడిన వ్యక్తి అని తనను అడిగితే ఎలాంటి సహాయం అయినా ఆయన చేస్తారని పేదలకు ఇప్పటికి కూడా ఉచిత కల్యాణ మండపాన్ని వివాహాలకు అందిస్తున్నాడని, కరోనా సమయంలో తన బంధువుల సహాయంతో ఎంతోమందికి దగ్గరుండి దహన సంస్కారాలు చేశాడని మచ్చలేని నాయకుడు మంచి మనసున్న గొప్ప మనిషి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి నజీర్ అలీ, అరీ పుల్ల ఖాన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సబార్డినేటర్ ఉద్యోగులకు భద్రతకు కృషి.

విశాలాంధ్ర- నందలూరు : మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం పనిచేస్తున్న ఆఫీసు సబార్డినేటర్ ఉద్యోగులకు భద్రతకు సమస్యలపై కృషి చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగభూషణం తెలిపారు. ఆదివారం విజయ వాడ లోని మాకినేని బసవ పున్నమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దశాబ్ద ఐక్య భవిష్యత్తు పోరాట బహిరంగ సభలో పాల్గొన్న ఆయన అన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, హెచ్ ఆర్ పాలసి, ఉద్యోగుల భద్రత తదితర అంశాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలుపుతమన్నారు. ఈ సభలో అన్నమయ్య జిల్లా సబార్డినేటర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుదు పూలతోట హరినాథ్ కు జ్ఞాపిక జెఏసి చైర్మన్ కాంతారావు,నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కల్యాణి అందివ్వడం జరిగింది.

ప్రేమ వేధింపులతో బాలిక మృతి : పులికుంటలో దారుణం

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని పులికుంట పంచాయతీ గుంటికాడపల్లెకు చెందిన బాలిక (14) ప్రేమ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న దారుణ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తరచూ నేను నిన్ను ప్రేమిస్తున్నాను, నాతో మాట్లాడాలి అంటూ వేధింపులకు గురి చేసేవాడు. దీంతో మనస్తాపానికి గురైన బాలిక అక్టోబర్ 9వ తేదీన తమ పొలం కోసం ఉంచిన గడ్డి మందును సేవించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం విషమించడంతో అక్టోబర్ 13వ తేదీ తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందింది. ఈ ఘటనపై గాలివీడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

రిమ్స్ మైక్రో బయాలజీ పీజీ వైద్య విద్యార్థుల ప్రతిభ..

విశాలాంధ్ర-కడప : తెలుగు రాష్ట్రాల తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లలో రాష్ట్రస్థాయి 28వ మైక్రో బయాలజీ విజ్ఞాన సదస్సు 2025 ఈనెల 10, 11 తేదీలలో హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో కడప ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్) మైక్రో బయాలజీ పీజీ విద్యార్థులు ద్వితీయ సంవత్సరానికి చెందిన డాక్టర్ దావూద్ సుహేల్ పెడగాగి విభాగంలో ద్వితీయ స్థానం, మొదటి సంవత్సరం పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ మైథిలి జనరల్ క్రిటికల్ థింకింగ్‌లో తృతీయ స్థానం సాధించారు. వీరిని కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.జమున, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, మైక్రోబయాలజీ హెచ్ఓడి డాక్టర్ బి నాగశ్రీలత సమక్షంలో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో జరగబోయే సదస్సులు, ఇతర కార్యక్రమాల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరచి కడప ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్) ప్రతిష్టను నలుదిశల వ్యాపించేలా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు.

ఎంపీడీవో రాధాకృష్ణన్‌కు సన్మానం

విశాలాంధ్ర - నందలూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పని చేస్తూ సుండుపల్లెకు బదిలీపై వెళ్తున్న రాధాకృష్ణన్‌ను ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీడీవో రాధాకృష్ణన్ మండలంలోని అధికారులకు, ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ సుపరిచితుడు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సునీల్ కుమార్, హబీబుల్లా ఖాన్, మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, శ్రీధర్ గౌడ్, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, కాకి చంద్ర, మండలం సచివాలయం సెక్రటరీలు,ఎంపిడిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర- అట్లూరు : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అట్లూరు మండలం టీడీపీ సీనియర్ నాయకులు బోవిల్ల. నంద గోపాల్ రెడ్డి, అట్లూరు మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డిలు అన్నారు. సోమవారం వారు కొండూరు గ్రామంలో నందగోపాల్ రెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు అదనంగా అన్న క్యాంటీన్లు, ఆటో డ్రైవర్లకు నగదు అందించారని పేర్కొన్నారు. అదేవిధంగా బద్వేల్ నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితీష్ రెడ్డి ఆదేశాలతో అట్లూరు మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో 16,347 మందికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశారన్నారు. ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక సీఎం చంద్రబాబు అని నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డిలు పేర్కొన్నారు.

జీఎస్టీతో ప్రయోజనం :ఆర్డీవో చంద్రమోహన్

విశాలాంధ్ర -బద్వేలు : రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తో పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆర్ డి ఓ చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై విస్తృత అవగాహన కల్పించేందుకు స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నుండి పట్టణమంతా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప రెవెన్యూ ఉద్యోగులు సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు వివిధ రాజకీయ పార్టీల, ప్రజాసం ఘాల నాయకులు వ్యాపారస్తులు ప్రజలు పాల్గొన్నారు.

డిమాండ్లను పరిష్కరించాలని వైద్యులు నిరసన

విశాలాంధ్ర-రామాపురం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తమ డిమాండ్లను పరిష్కరించాలనినల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్యుల సమస్యలను అలాగే వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. వైద్యులు గ్రామీణ దూర ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులతో సేవలు అందిస్తున్నప్పటికీ వారికి సరైన గుర్తింపు ప్రోత్సవము లభించకపోవడం బాధాకరమని వారు తెలిపారు. ప్రభుత్వ వైద్యుల హక్కులను గౌరవించి ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని పిహెచ్సి సిబ్బంది కోరారు.

బద్వేల్‌లో నకిలీ బ్రాండ్ మద్యం వ్యతిరేక నిరసన

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలో నకిలీ ఎన్ బ్రాండ్ కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ నాయకత్వం వహించారు. మహిళా నాయకులు, పార్టీ నేతలు, కార్యకర్తలుప్రజలు పాల్గొని కూటమి ప్రభుత్వ మద్యం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.ఈ నిరసన ర్యాలీ సిద్దవటం రోడ్డు ఎన్జీవో కాలనీ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమై, ఎక్సైజ్ కార్యాలయం వరకు కొనసాగింది. ఎక్సైజ్ అధికారులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నకిలీ ఎన్ బ్రాండ్ మద్యం సీసాలను పగలగొట్టి పార్టీ మహిళా విభాగం, కార్యకర్తలు నిరసన తెలిపారు. "కల్తీ మద్యం అరికట్టాలి", "నారా వారి సారా అరికట్టాలి", "కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్" అంటూ నినాదాలతో కార్యాలయం పరిసరాలు మార్మోగాయి. కల్తీ మద్యం తయారీ, పంపిణీలో పాలుపం

చుకున్న కూటమి ప్రభుత్వ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అనుబంధ విభాగాల మహిళా నాయకులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, ఏడు మండలాల పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు,జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

రూ. కోట్లు నిధులు కేటాయించాలి : సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర -బద్వేలు : దారిద్ర దిగువ రేఖనున్న దళిత నియోజక వర్గమైన బద్వేలు నియోజక వర్గానికి 2000 కోట్లు నిధులు కేటాయించాలని సిపిఐ బద్వేల్ ఇన్చార్జి వడ్డమాను వీరశేఖర్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జేవీ భవన్‌లో విలేకరుల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వడ్డమాను వీరశేఖర్, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గోపవరం మండలం దగ్గర సెంచరీ ప్లైవుడ్ కంపెనీఉన్నప్పటికీ స్థానికులకు అవకాశం లేకుండా పోయిందని ఈ నియోజకవర్గంలో దాదాపుగా 5000 మంది పైచిలుకు నిరుద్యోగులు కార్మికులు ఉన్నారని సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీలో స్థానికులకు అవకాశం కల్పించాలన్నారు. స్థానికులు చెన్నై హైదరాబాద్ బెంగళూరు వలస వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిలు నాగ దాసరి ఇమ్మానుయేలు, పివి రమణ,కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, గూడూరు పెంచలయ్య, విజయమ్మ, సనమాల చెన్నయ్య కౌన్సిల్ సభ్యులు పొంగూరు నాగరాజు పాల్గొన్నారు..

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన బేపారి మహమ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి పట్టణం అభి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు మాజీ రాష్ట్ర మైనార్టీ కమిషనర్ ఇక్బాల్ కుమారుడు నిఖా వేడుకలకు హాజరైన మాజీ మంత్రి, ప్రస్తుత పుంగనూరు శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ స్థానిక వైకాపా నేతలు శ్యామ్, షబ్బీర్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం వైసిపి నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలు రాయచోటి నియోజకవర్గం పరిధిలో వైసీపీ నాయకుల కార్యకర్తల పనితీరు తదితర అంశాలు చర్చించారు. అనంతరం బేపారి మహమ్మద్ ఖాన్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి నిఖా వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు వైసీపీ యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు అరికట్టాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో అంగన్వాడి కార్యకర్తలపై ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల స్థానిక రాజకీయ కక్షతో లేని పోని ఆరోపణలు చేస్తూ అధికారులపై ఒత్తిడి తెచ్చి మెమోలు ఇప్పించడం రాజీనామా చేయాలని ఒత్తిడి చేయడం చాలా దుర్మార్గమని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్ మంజుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే లలితమ్మ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డిలు సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు చెన్నమ్మ, నాయకురాళ్లు విజయ, సుజాతమ్మ, నాగలక్ష్మి, తారదేవి, పార్వతి, భవాని యశోద, అరుణ, ప్రభావతి, శాంతి, లలిత,నాగేశ్వరి మల్లేశ్వరి పాల్గొన్నారు.

కల్తీ మద్యం తయారీని అరికట్టాలి

విశాలాంధ్ర-రాయచోటి:కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని కూటమి ప్రభుత్వంపై మహిళలు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తంచేశారు.వైసీపీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, రాయచోటిలో కల్తీ మద్యానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన చేపట్టి, కల్తీ మద్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలంటూ ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైసిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ పర్వీన్, పట్టణ అధ్యక్షురాలు నాజనీన్‌లు మాట్లాడుతూ టిడిపి నేతల కనుసన్నల్లోనే కల్తీ మద్యం తయారుచేసి, నేరుగా హోటళ్లు, డాబాలు, రోడ్డు ప్రక్కన చిన్న అంగళ్లలో సైతం అమ్మకాలు చేపట్టడం దారుణమన్నారు. కల్తీ మద్యం తయారీతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ కూటమి నేతలపై వారు ధ్వజమెత్తారు. కల్తీ మద్యం తయారీపై ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని, ఆడబిడ్డల తాళిబొట్లు తెంచొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జిల్లా మహిళా కార్యదర్శి సరియా, మహిళ సభ్యులు మాదారబీ, అరిఫా, రజియా సుల్తానా, నాయకులు హాబీబుల్లా ఖాన్, ఆసీఫుల్లా ఖాన్ పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం..పట్టించుకోని పాలకులు..

49వ డివిజన్ సచివాలయాన్ని ముట్టడించిన సిపిఐ..

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆర్నేళ్లుగా ఆలంఖాన్ పల్లె స్మశానం డ్రైనేజీ నీటితో నిండిపోయింది.. మూడు నెలలుగా దస్తగిరి పేట వాసుల వీధుల్లోకి ఇళ్లల్లోకి ఇదే మురుగునీరు చేరి దోమలకు నిలయంగా, విష జ్వరాలకు ఆవాసంగా దస్తగిరిపేట నిలిచింది.. ఇంత జరిగినా పదే పదే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని కడప మున్సిపల్ కార్పొరేషన్ పాలక అధికార యంత్రాంగం వైఖరినీ నిరసిస్తూ వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ పేర్కొన్నారు. సోమవారం ఇళ్లల్లోకి వచ్చిన స్మశాన డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని విసిగివేసారిన దస్తగిరి పేట వాసులు సంబంధిత ఆలంఖాన్‌పల్లె లోని 49 వ డివిజన్ సచివాలయాన్ని ముట్టడించారు. సంబంధిత సచివాలయ సిబ్బందిని నిలదీశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని పాలక, అధికార యంత్రాంగానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకటశివ మాట్లాడుతూ ఎక్కడికక్కడ స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో

నగర పాలక అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. తక్షణమే దస్తగిరి పేట డ్రైనేజీ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు తగు తాత్కాలిక ఉపశమన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఆలంఖాన్ పల్లె శాఖ కార్యదర్శి నాగరాజు,49 వ డివిజన్ నాయకులు చెంచయ్య సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, భాగ్యలక్ష్మి, భరత్, నరేష్ దస్తగిరి పేటవాసులు మార్తమ్మ, సుబ్బమ్మ, శివ, సుబ్బరాయుడు, సాంబ, దర్బార్, వలి తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-కడప రూరల్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబరు 3 నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె చేపడుతున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ప్రకటించింది. ఈ మేరకు కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు నగర గౌరవాధ్యక్షులు కేసి బాదుల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తారక రామారావు సమ్మె నోటీసు అందజేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఆయనకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి వెంకటాద్రి నాయకులు చంద్ర జనార్ధన మేలంగి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - వీరబల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారుల సేవలు అభినందనీయమని ప్రిన్సిపాల్ అజంతుల్లా అన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఆరవ రోజు దత్తత గ్రామం పెద్ద మాదిగ పల్లిలో సామాజిక సాధికారిక సర్వే ఇంటింటికి వెళ్లి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 50 మంది పైబడి పాల్గొని ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి యజమానివివరాలు వారి విద్యా అర్హతలు సంవత్సరాదాయం పంటల మీద పెట్టుబడి దిగుబడి కుటుంబంలోని పిల్లల విద్యా అర్హతలు ఉద్యోగాల వివరాలను సేకరించారు. గ్రామంలో అవసరమైన సేవల పట్ల, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అభివృద్ధి చేస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్,రఘురామయ్య తెలిపారు.

ప్రపంచస్థాయి రాజధాని నిర్మించాలన్నదే సీఎం ఆశయం..

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : 25 పార్లమెంట్ స్థానాలకు మధ్యలో ఉన్నప్రదేశాన్ని రాజధానిగా ఎంపిక చేసి ప్రపంచంలో ఎక్కడా లేని రాజధానిని నిర్మిం చాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకున్నా కూడా అన్ని అధిగమించి ఒకపక్క రాజధాని లేకున్నా కూడా భావితరాలకు ఆలోచించి భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా గుంటూరు విజయవాడకు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని 25 పార్లమెంట్ స్థానాలకు కూడా మధ్యలో ఉన్న ప్రదేశాన్ని ఎంపిక చేసిన ఘనత బాబుకే దక్కుతుందని తెలిపారు.

హైలెవల్ కెనాల్ ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర- పులివెందుల: తుంగభద్ర హైలెవల్ కెనాల్ ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని జలవనరులశాఖ చీఫ్ ఇంజనీరు శ్యామ్‌ప్రసాద్‌కు చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి విన్నవించారు. పులివెందుల ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య లను సోమవారం ఆయన చీఫ్ఇంజనీరు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ హైలెవల్ కెనాల్ పనులు పూర్తయితే పిబిసి చివరి ఆయకట్టు వరకు నీరు అందుతుందన్నారు. దీనిపై శ్యామ్ ప్రసాద్ సానుకూలంగా స్పందించినట్లు జోగిరెడ్డి వెల్లడించారు.

నకిలీ మద్యాన్ని అరికట్టాలి: వైసిపి

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టాలని వైసీపీ డిమాండ్ చేసింది. మాజీ సీఎం జగన్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కల్తీ మద్యం వ్యాపారం జోరుగా సాగుతుందన్నారు. మొలకలచెరువులో ఇటీవల చోటు చేసుకున్న మద్యం కుంభకోణం ఉదాహరణ అన్నారు. కల్తీ మద్యం వల్ల ఎంతోమంది పేదలు ప్రాణాలు కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టకపోతే ముందు ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేశారు.

ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఉపాధ్యాయులే : ఎస్టీయు

విశాలాంధ్ర -కలసపాడు: ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఉపాధ్యాయులపై నే ఆధారపడి ఉంది అని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి రమణా రెడ్డి జిల్లా నాయకులు శేఖర్ బాబు, ఎస్వి సత్యనారాయణలు సూచించారు .కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు సోమవారం మండలంలోని వివిధ పాఠశాలల యందు విధులలో చేరిన వారిని ఎస్టియు నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ 2025 ద్వారా నియామకాలు పొంది కలసపాడు జడ్పీ బాయ్స్ హైస్కూల్, ఎగువరామాపురం జడ్పీ హైస్కూల్, బ్రాహ్మణ పల్లె రాజుపాలెం ప్రాథమిక పాఠశాలల యందు స్కూల్ అసిస్టెంట్లుగా ఎస్టీటీలుగా విధులలో చేరిన సుబ్బరాయుడు, గుర్రప్ప,శ్రావణి,బాలయ్య,నాయబ్ రసూల్,వైష్ణవి, శివశంకర్,రంగనాయకులు,శివశంకర్ రెడ్డిలను ఎస్టీయూ కలసపాడు మండల శాఖ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో అభినందనలు తెలియజేయడంతో పాటు,వారికి అవసరమైన సర్వీస్ రిజిస్టర్లు,వివిధ రకాల అప్లికేషన్లు, ప్రొఫార్మాలతో కూడిన సమాచార దర్శినిలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి పి.రమణారెడ్డి, ఎం.శేఖర్ బాబు, ఎస్.వి.సత్యనారాయణలు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కల్లా ఎంతో విలువైన ఉపాధ్యాయ వృత్తి అని ఆ వృత్తిని చేపట్టిన మీరు ధన్యులని, కనుక మన వంతు బాధ్యతగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దామన్నారు.మన న్యాయమైన డిమాండ్లు, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడానికి కూడా ఎస్టీయూ తో కలిసి ముందుకు సాగాలన్నారు. స్వాతంత్ర్య

రాకమునుపే ఆవిర్భవించిన నాటి నుండి ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా,హక్కులు బాధ్యతలను రెండు కళ్ళుగా భావించి పనిచేస్తున్న ఎస్టీయూలో సభ్యులుగా చేరాలని కోరారు. మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్ లు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు సర్వీసు అందించడంలోనూ ఉద్యమాలు చేయడంలోనూ అదే విధంగా సామాజిక సేవలో సైతం ఎస్టియు అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం నిరంకుశ ధోరణిలతో ఉపాధ్యాయ విద్యారంగం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుందని ఆ సమస్యల పరిష్కారం కోసం ఎస్టియుతో కలిసి నడవాలన్నారు. సంఘ నాయకులుగా ముందుకు రావాలనుకునే వారి కోసం ఎస్టీయూ ఒక మంచి వేదిక,అవకాశం కల్పిస్తుందన్నారు.నూతన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.రమణయ్య, జె మెర్సీ మాలిని సంఘ నాయకులు కె.వి.సత్యనారాయణ, కే.శ్రీనివాసులు,ఎం.వి రమణ,కమాల్, శివారెడ్డి,బ్రహ్మారెడ్డి, బాలరాజునాయక్, విజయభాస్కర్ రెడ్డి వినోద్ కుమార్ నాగిరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకురండి: ఎస్టీయూ

విశాలాంధ్ర-వేంపల్లి: ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకురావాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2025 డీఎస్సీ ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులతో సోమవారం వేంపల్లిలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని సాధించిన ఈ విజయం ద్వారా బడుగు బలహీన వర్గాల పిల్లలకు గుణాత్మక విద్య సాధనలో వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించాలన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం విద్యారంగ ఉన్నతి కోసం అనేక ఉద్యమాల ద్వారా ఉపాధ్యాయ హక్కుల కోసం ఉద్యమించి చిందన్నారు. ప్రతి ఒక్కరూ ఎస్టీయూలో సభ్యత్వం పొంది సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ప్రసాద్, శివమున్నెమ్మ, లక్ష్మీనరసింహ, జనార్ధన్ రెడ్డి, మహబూబ్ బాషా, శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, మస్తాన్ వల్లి, అక్బర్ బాషా, రాయుడు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణకు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బోనాల ఖాదర్‌వలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ నేతృత్వంలో ఓటర్ల జాబితాలోని అవకతవకలను నిరసిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సంతకాల సేకరణ ప్రారంభించాన్నారు. కార్యక్రమంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పులివెందుల బోనాల ఖాదర్ వల్లి వెల్లడించారు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ కూటమిపై విమర్శలు చేస్తూ, ప్రజల ఓట్లను దోచి మూడోసారి అధికారంలోకి వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ ఆవేదన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాల్లో లేని ఓట్లను ఉన్నట్లుగా చూపించడం, నిజమైన ఓట్లను తొలగించడం వల్ల ప్రజాస్వామ్యం అవమానించబడిందని, నిజమైన ఓటర్లు తమ హక్కులను వినియోగించలేకపోతున్నారని బోనాల ఖాదర్ వల్లి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్,మహిళా నాయకులు విజయ,నాయకులు చంద్రబాబు,ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

వేప చెట్లకు తెగులు బెడద

విశాలాంధ్ర - సింహాద్రిపురం : ఔషధ గుణాలున్న వేప చెట్టుకు మళ్లీ కష్టం వచ్చింది. వింత వ్యాధితో చెట్లు ఎండిపోతున్నాయి ఆకులు ,రెమ్మలు ,కొమ్మలు కాండంతో సహా ఎర్రబారి చెట్లు మోడు వారి పోతుంది. గతంలో ఇదే మాదిరిగా వేప చెట్టు ఎండిపోగా వాటంతటావే తిరిగి చిగురించాయి తాజాగా ఈ సీజన్లో తెగులు మళ్లీ విజృంభిస్తుంది కాగా వేప పుల్ల పుల్లని వాడటానికి సైతం పలువురు జంకుతున్నారు. వేప చెట్టుకు టి మస్కిటో బగ్ తెగులు సోకడంతో ఎక్కడికక్కడ వేప చెట్టు నిండున ఎండుతున్నాయి వర్షాలతో వచ్చగా ఉన్న చెట్లు ఉన్నట్టుండి ఎండిపోతున్నాయి. ఈ తెగులు వేపచెట్టుకు సోకడం చాలా అరుదు. ఈ ఏడాది ఇది మరింతగా విజృంభించింది . టి మస్కిటోబగ్ అనే పురుగు ఉదయం, సాయంత్రం వేళలో వేప చెట్టు కొమ్మల చిగుళ్ళు వద్ద ఆకుల రసాన్ని పీల్చుతుంది. దీంతో కొమ్మలు కాలిపోయినట్లు అవుతాయి ఈ పురుగులు వర్షాకాలం, శీతాకాలంలోనే ఆకుల రసాన్ని పిలుస్తాయి. వేసవికాలంలో ఎండల తీవ్రతకు ఈ పురుగులు తట్టుకోలేవు అందువల్ల ఈ తెగులు వేసవి కాలంలో సోకదు.

లింగాల్లో స్మార్ట్ కిచెన్‌కు భూమిపూజ

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్మార్ట్ కిచెన్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ లింగాల మండల ఇంచార్జి దేవిరెడ్డి సంజీవ్ రెడ్డి ,వేంపల్లి పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి ,మండల కన్వీనర్ యమ్మనూరు విశ్వనాథ రెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గద్దం అమర్నాథ్ యాదవ్ లు పాల్గొన్నారు. రూ.38 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న ఈ స్మార్ట్ కిచెన్ ద్వారా మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకుంటామని నేతలు తెలిపారు. లింగాల మండల టీడీపీ ఇంచార్జి యమ్మనూరు విశ్వనాథ రెడ్డి సీనియర్ నేత దేవిరెడ్డి సంజీవ రెడ్డి మండల విద్యాధికారులు రామకృష్ణయ్య మరియు శ్రీనివాసులురెడ్డితో కలిసి

పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించేందుకు కృషి చేస్తామని త్వరలోనే స్కూల్ ను పూర్తిచేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారి మనోహర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, నీటి సంగాల ఉపాధ్యక్షుడు గురివిరెడ్డి, టీడీపీ నాయకులు సారెడ్డి గంగాధర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి , మహేష్ రెడ్డి, ఏంయిటీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ఉల్లి రైతుల ఉసురు తప్పదు - తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఈనెల 16వ తేదీన కర్నూలులో సూపర్ జీఎస్టీ ఎ సూపర్ సేవింగ్స్ పేరుతో భారీ బహిరంగ సభ జరపాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ,రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు .సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కర్రు కాల్చి వాతలు పెట్టి తర్వాత అయింట్మెంట్ రాసినట్లుంది మోడీ ప్రభుత్వం వైఖరి అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నాలుగు స్లాబుల గబ్బర్ సింగ్ టాక్స్ తో ప్రజలను పీల్చి పిప్పి చేసి ఇప్పుడు రెండు స్లాబులు చేసి అదేదో ప్రజలకు బ్రహ్మాండమైన మేలు చేసినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. , ఉల్లి రైతుల పట్ల ఈ వివక్ష తగదన్నారు. ప్రభుత్వం వెంటనే రంగ ప్రవేశం చేసి క్వింటాలుకు 1200 రూపాయలు చొప్పున ఉల్లిని కొనాలని ,కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉల్లి వేసిన రైతులకు హెక్టారుకు 50 వేల రూపాయలు

చొప్పున ఆర్థిక సహాయం చేయాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 1,04,125 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండగా అందులో ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే 12,912 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని తులసి రెడ్డి సూచించారు.

సమస్యలపై బిటెక్ రవి స్పందించడం అభినందనీయం: జెడ్పీటీసీ లతారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంత సమస్యల పై టిడిపి ఇన్చార్జి బిటెక్ రవి స్పందించి అందుకు పరిష్కారమందించడం అభినందనీయమని జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను సోమవారం ఆమె పంపిణీ చేశారు. ఆమె 30 మంది లబ్ధిదారులకు రూ. 19,24,559లు విలువచేసే చెక్కులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఈ ఆర్థిక సహాయం ద్వారా లబ్ధిదారుల కుటుంబాలకు కొంత ఊరట లభిస్తుందన్నారు. ప్రజల కష్టనష్టాలను అర్థం చేసుకొని ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సహాయం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజా దర్బార్ ద్వారా టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అందించడం శుభపరిణామన్నారు.

ఈనామ్ విధానాన్ని అమలు చేస్తాం: చైర్మన్ అమర్‌నాథ్‌యాదవ్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు మేలు జరిగేలా ఈనామ్ విధానాన్ని అమలు చేస్తామని చైర్మన్ గద్దం అమర్‌నాథ్‌యాదవ్ స్పష్టం చేశారు. స్థానిక మార్కెట్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ-నామ్ వల్ల రైతులకు మంచి ధరలు వస్తాయన్నారు. దేశంలో ఉన్న మార్కెట్లో ఏ ధరలు వస్తాయో వాటి వివరాలు రైతులకు డిస్ప్లే ద్వారా వెల్లడిస్తామన్నారు. దేశంలో ఏ మార్కెట్లో ఉన్న వ్యక్తి అయినా పులివెందుల మార్కెట్లో కాయలు కొనుగోలు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ-నామ్ రైతులకు అపోహగా ఉంది అది రైతులకు మంచి చేసేది తప్ప కీడు చేయదన్నారు. కావున అపోహలు నమ్మరాదన్నారు. ఈనామ్ విధానం అమలు చేస్తే అధిక ధరలు వచ్చే అవకాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందించడానికి ఈనామ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర అందించడానికి సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు.

పులివెందుల మార్కెట్లో చీని రైతులకు మద్దతు ధర కోసం టిడిపి బిటెక్ రవి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. పులివెందుల మార్కెట్ కు చీని కాయలు తీసుకొచ్చే ప్రతి రైతుకు భరోసా కల్పిస్తామని అమర్నాథ్ యాదవ్ మరోసారి స్పష్టంచేశారు.

కడప రిమ్స్‌లో 'ఆక్సిజన్ సరఫరా' కాంట్రాక్ట్ వ్యవహారంలో 'గోల్ మాల్.!

♦అధికార దర్పంతో అగ్రిమెంట్ రద్దు
♦అప్పనంగా మరో సంస్థకు కట్టబెట్టిన వైనం
♦అగ్రిమెంట్ దక్కించుకున్న ఏజెన్సీపై 2021లో తిరుపతిలో కేసు నమోదు
♦అలాంటి సంస్థకే ఆక్సిజన్ సరఫరా కాంట్రాక్టును ఇచ్చిన అధికారులు..

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో రోగుల వైద్యం కోసం ఉపయోగించే ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా కాంట్రాక్ట్ వ్యవహారంలో అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లుగా అగ్రిమెంట్లు మార్పులు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పక్కా ఆధారాలు చెబుతున్నాయి. వైయస్సార్ జిల్లా ఎర్రగుంట్ల కు చెందిన వారాశి ఆక్సిజన్ సరఫరా సంస్థకు 2015 నుంచి 2020 వరకు ఆక్సిజన్ సరఫరా చేసేందుకు కాంట్రాక్ట్ ప్రభుత్వం ఇచ్చింది. తర్వాత మూడు సంవత్సరాలు, తర్వాత ఒక్కో సంవత్సరం చొప్పున 2025 వరకు ఒప్పందం ఇచ్చారు. తాజాగా జూలై 22న కలెక్టర్ మరో ఏడాది పాటు రెన్యువల్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే ఉత్తర్వులను ఈ ఏడాది ఆగస్టు ఒకటి నుంచి 2026 జూలై 31 వరకు ఆక్సిజన్ సరఫరా కాంట్రాక్టును రెన్యువల్ చేశారు. కానీ ఉన్నపలంగా రాజకీయ జోక్యంతో జూలై 26 న వారాశి వారి అగ్రిమెంట్ ను రద్దు చేశారు. అదే నెల జూలై 30న కర్నూలుకు చెందిన శ్రీ భారత్ ఫార్మా సంస్థతో ఆక్సిజన్ సరఫరా కోసం అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. శ్రీ భారత్ ఫార్మా కంపెనీ రాష్ట్రవ్యాప్తంగా 2018 నుంచి 10 సంవత్సరాల పాటు కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు ఆక్సిజన్ సరఫరా చేసేందుకు ఎలాంటి టెండర్లు పిలవకుండానే అగ్రిమెంట్ చేశారు. ఆ క్రమంలోనే 2015లో కడపలోని రిమ్స్‌కు 2020 వరకు వారాశి సంస్థకు ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా కోసం కాంట్రాక్టర్ ను ఇచ్చారు. 2021లో కర్నూలు జిల్లాకు చెందిన శ్రీ భారత్ వారు కాంట్రాక్ట్ రావాల్సి ఉండగా అప్పటి పరిస్థితుల్లో సిలిండర్ల సరఫరా సక్రమంగా చేయలేక పోతామని భావించి రిమ్స్ లో ఆక్సిజన్ కాంట్రాక్ట్ విధానాన్ని పాటించేందుకు రాలేదు. ఈ క్రమంలో వారాశి వారికే ప్రభుత్వం ఆక్సిజన్ సిలిండర్ల కాంట్రాక్ట్ ను మూడేళ్ల పాటు ఇచ్చింది. తర్వాత రెండేళ్ల పాటు ఏడాది చొప్పున పొడిగించారు. తర్వాత మరో ఏడాది పొడగించిన కాంట్రాక్టును అధికారులు ఉత్తర్వులు జారీ చేయగా, ఉన్నపలంగా రద్దుచేసి శ్రీ భారత్ ఫార్మా వారికి కట్టబెట్టారు. శ్రీ భారత్ ఫార్మా వారు ఆక్సిజన్ సిలిండర్ల సరఫరాను సక్రమంగా చేయకపోవడం వల్ల 23 మంది ప్రాణాలు కోల్పోయారని తిరుపతిలో రుయాహాస్పిటల్ అధికారులు 2021 జూలై 23న ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో అలిపిరి పోలీస్స్టేషన్లో క్రైమ్ నెంబర్ 738/2021 అప్పటి సీఐ దేవేంద్ర కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అలాంటి సంస్థకే కడప రిమ్స్ అధికారులు ఆక్సిజన్ సరఫరా కాంట్రాక్ట్‌ను మరల కట్టబెట్టడాన్ని పరిశీలకులు తప్పుపడుతున్నారు.కర్నూలుకు చెందిన శ్రీ భారత్ ఫార్మా సంస్థకు ఆక్సిజన్ సరఫరా కోసం క్యూబిక్ మీటర్ రూ.28 మేరకు చెల్లించే విధంగా 2018 నుంచి 2028 వరకు కాంట్రాక్ట్ ప్రభుత్వం కట్టబెట్టింది. అలాగే ప్రతి సంవత్సరం రూ.28 లకు అదనంగా 2% పెంచుతూ ఒప్పందంలో నిబంధనలను విధించారు. కాంట్రాక్ట్ మధ్యలో ఐదు సంవత్సరాల పాటు 2020 నుంచి 2025 వరకు సరఫరా చేయక పోయినా, మరల వారికి ఏడాది నుంచి 2026 వరకు ఏడాది పాటు కాంట్రాక్టును పొడిగించడం ఎంతవరకు సమంజసం. దక్షిణ భారతదేశంలోనే ఎక్కువ రేటుతో 36 రూపాయలు క్యూబిక్ మీటర్ ఆక్సిజన్ ను సరఫరా చేసే ఏకైక సంస్థ కర్నూలుకు చెందిన శ్రీ భారత్ ఫార్మా కంపెనీ కావడం గమనార్హం. శ్రీ భారత్ ఫార్మా కంపెనీ ఏజెన్సీ విధానాలపై కర్నూలు అనంతపురం జి జి హెచ్ లలో జరుగుతున్న అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ కమిటీ తో విచారణ చేయాలని మంత్రి టీవీ భరత్ డిమాండ్ చేయడం గమనార్హం. అలాంటి సంస్థకు, ఎక్కువ ధరకు మరల ఏజెన్సీని ఆక్సిడెంట్ సరఫరా కోసం రెన్యువల్ చేయడం హాస్యాస్పదం... అవినీతిమయంగా భావించాల్సి వస్తోంది.

పరీక్షలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర -మైలవరం : అసెస్మెంట్ ఫార్మేట్ టు పరీక్షలను మండలంలోని చిన్న కొమ్మర్ల ఉన్నత పాఠశాల, పెద్ద కొమెర్ల, సి కొత్తపల్లి, తొర్రవేముల ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బత్తిన చిట్టిబాబు తనిఖీ చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 13,14 తేదీలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు 13, 14,15 తేదీలలో పరీక్షలు జరుగుతున్నాయని కాబట్టి పరీక్షల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పరీక్షలను సజావుగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

ఎంపీడీవోగా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండలానికి నూతన మండల అభివృద్ధి అధికారిగా రామచంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయనకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి టీడీపీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు శ్రీయపురెడ్డి శ్రీనివాసులురెడ్డి యువ నాయకులు, కానాల మల్లికార్జునరెడ్డి పూజ శివ యాదవ్ ఆయన చాంబర్ల ప్రత్యేకంగా సత్కరించారు ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోగా బాధ్యతలను చేపట్టిన రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వాముల ఆశీస్సులతో మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేయడం ఎన్నికల ముందు ఇక్కడి నుండి బదిలీ వెళ్లిపోవడం మైలవరం డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తూ అక్కడ ఎంపీడీవో గా బాధ్యతలను చేపట్టడం జరిగిందన్నారు. తిరిగి బ్రహ్మంగారిమఠం మండల అభివృద్ధి అధికారిగా ప్రమోషన్ లో రావడం జరిగిందని ఆయన తెలిపారు ప్రజలకు నాయకులకు అందుబాటులోనే పనిచేస్తానని తెలిపారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : త్వరలో జరగబోయే పదో తరగతి ఇంటర్ విద్యార్థులు బాలికలు ఉత్తీర్ణత సాధించాలని సర్వ శిక్ష అభియాన్ స్టేట్ డైరెక్టర్ అనురాధ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబాయి బాలికల ఉన్నత పాఠశాల అస్మిక తనిఖీ చేపట్టా అనంతరం ఆ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలన చేసి రికార్డులను పరిశీలన చేసి అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు విద్యకు ఖర్చు చేస్తుందని ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని త్వరలో జరగబోయే ఇంటర్ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణ మార్కులను సాధించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రూతు ఆరోగ్య మేరీ మండల విద్యాశాఖ అధికారి, పుల్లయ్య కస్తూరి బాయి బాలికలు ఉన్నత పాఠశాల ఎస్ ఓ అనూష వారి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యంపై వైసీపీ నేతలు ధర్నా చేయడం విడ్డూరమే : రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నకిలీ మద్యంపై వైసీపీనాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని తెలుగు వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నకిలీ మద్యాన్ని 2019 నుండి రాష్ట్రంలో తయారుచేసిన ఘనత వైసీపీ నాయకులకి, కార్యకర్తలకి దక్కిందన్నారు. నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ నకిలీ మద్యం కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. నకిలీ మద్యం కుంభకోణంలో ఇప్పటికే పలువురి నిందితుల్ని కూడా ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పెద్దలు, నకిలీ మద్యం సృష్టించిన నిందితుల్ని కాపాడే ప్రయత్నం చేశారని తెలిపారు. అర్థం లేని ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని విమర్శిస్తే భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు పెనుబాల ప్రేమ్ కుమార్, ముస్లిం మైనారిటీ నాయకుడు వల్ల ప్రకాష్‌లు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై అవగాహన :ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలో 99 శాతం వస్తువులు మరియు సేవలు పన్ను ప్రభుత్వము అందిస్తున్న జీఎస్టీ,పై ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు అవగాహన కల్పించారు.రోజు వారి నిత్యవసర వస్తువులు సామాగ్రి ఆరోగ్య జీవిత బీమా దుస్తులు పాదరక్షకులు మందులు వాహనాలు ప్రభుత్వం కల్పిస్తున్న పన్నులు తగ్గుదలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వం విధించిన టాక్స్ ద్వారా వచ్చిన ధనముతో పేద మధ్య తరగతి వర్గాల సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వాలు ఏ రకంగా చేపట్టినది ప్రజలకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ 2 రవీంద్ర నాయక్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు,అంగన్వాడి ఉపాధ్యాయులు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఒక పిలుపుతో పునర్ వైభవం



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్లలో బలిజ కోట వీధిలో దాదాపు 8వ శతాబ్దపు ప్రసిద్ధిగాంచిన పడమర ముఖం కలిగిన శివాలయం 30ఏళ్లుగా నిరాధారంగా పూజలు అందుకోకుండా దీనావ్యవస్థలో ఉంది. శివాలయ ప్రాంగణం చుట్టూ చెట్లతో జంతువులు మూత్రంతో శిథిలావస్థకు చేరుతుంది. గత 5 రోజుల క్రితం గుడి పరిస్థితి చూసి తట్టుకోలేక పోరుమామిళ్ల లవర్ సోషల్ మీడియా పేజీలో వీడియోనీ అప్‌లోడ్ చేశారు. దానికి స్పందించిన ప్రజలు పోరుమామిళ్ల గ్రామస్థులు చుట్టుపక్కల ప్రాంతాల వారు. ప్రజల సహకారంతో పురాతన ఆలయానికి పునర్ వైభవం తీసుకు రావడం జరిగింది. మన పోరుమామిళ్ల యువత బృందం. పోరుమామిళ్ల సర్పంచ్ స్పందించారు.

శాంతి సమాజ స్థాపనే మానవత సంస్థ లక్ష్యం :ఎల్.వి.సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : శాంతి సమాజ స్థాపనే మానవత సేవా సంస్థ యొక్క ఉద్దేశ్యమని మనిషి మనిషికి సాయం చేయడమే సంస్థ యొక్క ఉద్దేశ్యమని మానవత సేవా సంస్థ మండల అధ్యక్షులు లేవాకు వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం చెన్నూరు రామాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మానవత సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న వ్యక్తుల కన్నీటి బొట్టును తుడిచి మానవత్వాన్ని చాటి వారికి చేయూతను అందించడమే మానవత సేవా సంస్థ లక్ష్యమన్నారు. 108 మంది సభ్యులతో ప్రారంభమైన సంస్థ నేడు 180శాఖలతో సుమారు 80వేల మంది సభ్యులతో విస్తరించిందన్నారు. సంస్థలోని కార్యవర్గ సభ్యులు సభ్యత్వనమోదును పెంచేందుకు తమవంతు కృషి చేయాలని పేర్కొన్నారు. త్వరలోనే పాఠశాలలోని విద్యార్థులకు నైతిక విలువలు, శాంతి సమాజ నిర్మాణ స్థాపన తదితర అంశాలపై సూచించడం జరుగుతుందన్నారు. అనాథ శవాలకు అంత్యక్రియలు జరపడం, మరణించిన కుటుంబాలకు ఓదార్పు, సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొని వారికి అండగా ఉండడం, మానవత సంస్థ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్లు, శాంతిరథాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సేవాసంస్థ కార్యవర్గ సభ్యులు పి.కార్తీక్‌రెడ్డి, సదాశివరెడ్డి, నారాయణరెడ్డి, గురుప్రసాద్, నాగేశ్వర్‌రెడ్డి, చంద్రాయాదవ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు అభినందనలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఎస్టీయు పోరుమామిళ్ల మండల శాఖ ఘనంగా సన్మానించటంతో పాటు వీరికి అవసరమైన ఫారమ్‌తో కూడిన ఫైల్‌ను అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీకు అవసరమైన సమాచారం కోసం ఎప్పుడైనా ఫోన్ చేసిన వెంటనే స్పందించే సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం అని ఉపాధ్యాయులకు ఎస్టీయు ప్రాంతీయ కార్యాలయం నుండి ఉచితముగా సర్వీస్ అందిస్తామని తెలియజేస్తు,మనపాఠశాలలకు వచ్చే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలని కోరారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె. పుల్లయ్య, ఎ.జయరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. గుర్రయ్య, జిల్లా కమిటీ కన్వీనర్ యస్.అబ్దుల్ హుసేన్,రీజనల్ కో-కన్వీనర్ ఆర్. రమణయ్య, యస్.రౌషన్ జమీర్, ఉపాధ్యాయులు టి. జయరాములు, యమ్. వెంకట్రామిరెడ్డి, బి.రఘురామిరెడ్డి, శ్రీ కొండయ్య పాల్గొన్నారు.

సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి చైతన్యం అవసరం

విశాలాంధ్ర-వాల్మీకిపురం:: కార్డియోపల్మోనరీ రిససిటేషన్ అంబే సీపీఆర్ (హృదయ శ్వాస పునరుద్ధరణ ప్రక్రియ) అని దీనిపై ప్రతి ఒకరికి అవగాహనతో పాటు చైతన్యం అవసరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహమ్మద్ రఫీ అన్నారు మండలంలోని విటలం పంచాయతీలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో సోమవారం సీపీఆర్పై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు (ప్రతి ఒకరూ ఇలాంటి ప్రక్రియపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో రెడ్డెమ్మ సవిక్మ నాగరత్న, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆదిత్య క్యాంపస్ సెలెక్షన్స్‌లో విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె:: మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం "బీటెక్ "నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు "హెచ్ ఎం జి టెక్నాలజీస్ " వారు నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్స్ లో 5 మంది విద్యార్థులు నెలకు 15వేలు వేతనంతో ఎంపికైనట్లు' హెచ్ ఎం జి టెక్నాలజీస్ " సంస్థ తెలిపినది. కళాశాల డైరెక్టర్ డాక్టర్, ఎస్. రామలింగా రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఎన్నో కొత్త కొత్త టెక్నాలజీలను కృషితో పట్టుదలతో నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, పి. రాయుడు గారు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ మనోజ్ కుమార్, వివిధ విభాగాల విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అందించారు.

చెక్‌లేని పోస్టులు

అక్రమ రవాణా దారులకు రాజమార్గాలు

విశాలాంధ్ర-రామసముద్రం: అన్నమయ్య జిల్లా లోని రామసముద్రం మండలం కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా శ్రీనివాసపురం ములబాగల్ తాలూకా సరిహద్దులో ఉంది మండల కేంద్రమైన రామసముద్రం చెంబ కూరు కురిజల ఎలా నెల్లూరు చొక్కాడ్లపల్లి ఆల్వేపల్లి గజ్జి గంగనపల్లి వద్ద గతంలో చెక్పోస్టులు ఉండేవి అక్రమ రవాణాకు అడ్డుకట్ట ఉండేది నేడు ఆ పరిస్థితి పోయి చెక్పోస్టులు అలంకారప్రాయంగా మారి షెడ్డులు మాత్రం ఖాళీగా దర్శనమిస్తున్నాయి దీంతో కర్ణాటక కు అక్రమంగా రవాణా పెద్ద ఎత్తున జరుగుతోందని ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు అంతేకాకుండా కర్ణాటక నుండి మండలంలో కొన్ని గ్రామాలలో బెల్ట్ షాపులకు అక్రమంగా కర్ణాటక మద్యం సరఫరా అవుతోందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు చెక్పోస్టులలో భద్రత కట్టుదిట్టం చేస్తే అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చునని ప్రజలు కోరుతున్నారు అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గల్లంతైన విద్యార్థి మృతి

విశాలాంధ్ర- మదనపల్లె :-మదనపల్లె బసినికొండ హంద్రీనీవా కాలువ లో ఆదివారం ఈతకు వెళ్లి 10వ తరగతి విద్యార్థి సాయికిరణ్(16)గల్లంతైన సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం సాయికిరణ్ మృతదేహం లభించింది. రామారావు కాలనీకి చెందిన సురేష్, సరళ దంపతుల కుమారుడు సాయికిరణ్ బసినికొండ అభ్యుదయ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం కూడ స్కూల్ యజమాన్యం స్పెషల్ క్లాసుల పేరుతో తరగతులు నిర్వహించడంతో పాఠశాల కు వెళ్లాడు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పక్కనే ఉన్న హంద్రీనీవా కాలువకు ఈతకువెళ్లాడు. ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గల్లంతయ్యాడు. రాత్రింబవళ్లు గాలింపు చేపట్టడంతో మృతదేహం లభ్యమైంది. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురంలో హిందూ స్మశాన వాటికకు స్థలం లేకపోవడంతో కొండాపురం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ గుర్రప్పను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కొండాపురం గ్రామం ముంపునకు గురి కావడం జరిగింది. అధికారం కొండాపురంలోని కొంత భాగం ముంపునకు గురి కాలేదు. అందరికి సంబంధించిన స్మశాన వాటిక ముంపునకు గురి కావడం జరిగింది. కొత్తగా ప్రభుత్వం స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించడం పోవడంతో ఎవరైనా మరణించిన సమయంలో ఎక్కడ అంత్యక్రియలు నిర్వహించాలో అర్థం కాక వారి కుటుంబ సభ్యులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున అధికారులు స్పందించి వెంటనే స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేకంత రథం నిలుపుదల చేయడానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బాల ఓబులేసు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సుబ్బారావులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుకు తాళాలు- రోడ్డుపై బైఠాయించిన రైతులు

అధికార నిర్లక్ష్యంతోనే రైతులుకు అన్యాయం - ఏ ప్రభుత్వం వచ్చిన న్యాయం రైతులకు జరగదా ?

విశాలాంధ్ర-మదనపల్లి: టమాటా గుర్రంకొండ మార్కెట్ యార్డ్ కు తాళాలు వేసి రోడ్డుక పై బైఠాయించిన సంఘటన సోమవారం జరిగింది వివరాలకు వెళితే రైతులు పండించిన టమాటా పంట లో 30% మంది యాజమాన్యానికి ఇస్తున్నామని ఆ గ్రామ వ్యక్తం చేశారు నూరుగంపలకు 20 గంటలు ఉచితంగా నూరు రూపాయలకు 10 రూపాయలు కమిషన్ రూపంతో గేటు,కూలి, అంటూ రైతులకు మోసగిస్తున్నారని మార్కెట్ యార్డుకు తాళాలు వేశారు. ఏ ప్రభుత్వ వచ్చిన రైతులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తపరిచారు ఎన్నికల ముందు నాయకులు తమకు న్యాయం చేస్తామని బహిరంగ సభలలో వాగ్దానాలు ఇస్తారు తప్ప ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఏ ఒక్క ప్రభుత్వము కూడా రైతులకు న్యాయం చేసిన సంఘటన కనబడలేదని తెలిపారు. కడప బెంగళూరు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ధర్నాను విరమించాలని కోరగా ఎన్ని సంవత్సరాలు రైతులను మోసపోవాలో చెప్పాలని పోలీసులకు రైతులు నిలదీశారు. రైతులకు ఏ చట్టాలు వర్తించవా అంటూ ఆవేదన వెలిబుచ్చారు. తమకు న్యాయం జరిగే వరకు ఎలాంటి వ్యాపారాలు మండి యజమాన్యం మరియు అధికారులు నిర్వహించరాదని తెలిపారు

డీఎడబ్ల్యూ మరియు మహర్షి స్కూల్ స్థలంపై కోర్టులో పిల్ ఎందుకు వేయలేదు :ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: డీఏడబ్ల్యూ కళాశాల మరియు మహర్షి స్కూల్ స్థలంపై కోర్టులో ఎందుకు పిల్ వేయలేదని మాజీ ఎమ్మెల్యే రాచమల్లును టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉండగా అసాంఘిక కార్యకలాపాలు పెంచి పోషించినందుకే రాచమల్లును ప్రజలు ఇంటికి పరిమితం చేశారని గుర్తు చేశారు. అనాడు ప్రతి పక్షంలో ఉన్న నేను ప్రతిపక్ష పాత్ర చురుకుగా ప్రజాసమస్యలే తన గొంతుకగా వినిపించాననన్నారు. నేడు ప్రతి పక్షంలో ఉన్న రాచమల్లు, ఆయన బావమరిది బంగారెడ్డిలు ప్రతిపక్ష పాత్ర పోషించడంలో విఫలం చెందారన్నారు. ఎగ్జిబిషన్‌లో అధిక రేట్లపై ప్రతిపక్షంలో ఉన్న వారు ప్రశ్నించాల్సింది పోయి ప్రవీణ్‌రెడ్డి ఇప్పుడు మాట్లాడవేమిటి అని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. రాచమల్లు ఏమి మాట్లాడినా డబ్బుకోసమేనన్నారు. మహర్షి స్కూల్ స్థలంపై పిల్ ఎందు కు వేయలేదు, డబ్బులు ముట్టాయి కాబట్టే కోర్టులో పిల్ వేయలేదన్నారు.

అఖిల భారత బంజారా సేవా సంఘం

జిల్లా అధ్యక్షుడు గా అమరేంద్ర నాయక్

విశాలాంధ్ర- మదనపల్లె : అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గా మదనపల్లె నక్కలదిన్నె తాండాకు చెందిన అమరేంద్రనాయక్ ఎన్నికయ్యారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో ఆదివారం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారాల ఆత్మీయ సదస్సులో ఈ ఎన్నిక జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా లాయర్ నగేష్ నాయక్, సెక్రెటరీ గా వేణుగోపాల్ నాయక్, జాయింట్ సెక్రెటరీ గా మునుస్వామి, ట్రెజరర్ గా ప్రభాకర్ నాయక్, వైస్ ట్రెజరర్ గా శ్రీకాంత్ నాయక్, సలహాదారులుగా రామా నాయక్, రెండో సలహాదారునిగా గ్యాంగే నాయక్, జిల్లా యువజన నాయకుడిగా రామ్మూర్తి నాయక్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం అమరేంద్రనాయక్ మాట్లా డుతూ బంజారాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. బంజారాలకు రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. నాపై నమ్మకముంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నేడు ఉదయం 9:00గంటలకు పట్టణ నడిబొడ్డున గల శివాలయం సర్కిల్ నందు నిర్వహిస్తున్నట్లు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల పదవులలో ఉన్న వారు, జిల్లా, రాష్ట్ర స్థాయి పదవులలో గల నాయకులు, వైకాపా కుటుంబ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యాప్రదాత డాక్టర్ ఎన్ సేతు

జన్మదిన వేడుకల్లో వక్తల కితాబు

విశాలాంధ్ర- మదనపల్లె :-మదనపల్లె పట్టణంలో గత మూడు దశాబ్దాలుగా విద్యా ప్రదాతగా వెలుగొందుతూ భావిభారత పౌరులను తీర్చిదిద్దిన కీర్తి కెరటం డాక్టర్ ఎన్ సేతు అని వక్తలు కితాబిచ్చారు. సోమవారం పట్టణంలోని స్థానిక సొసైటీ కాలనీలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆ సంస్థ అధినేత డాక్టర్ ఎన్ సేతు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పట్టణంలోని రాజకీయ నాయకులు, ప్రముఖులు, విద్యా పండితులు, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యా రు.

పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో నకిలీ మద్యం తయారు చేసి పేద ప్రజల ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం గాంధీ పార్క్ నుండి పెద్దఎత్తున మహిళలతో శవపేటికతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి బయలుదేరి గాంధీ రోడ్డు, విజయకుమార్ సర్కిల్ మీదుగా జమ్మలమడుగు రోడ్డులోని ఎక్సైజ్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాచమల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పమంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నకిలీ మద్యం తయారు కేంద్రాలను ఏర్పాటుచేసి ఎన్ బ్రాండ్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యం సప్లయ్ చేసి పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. నకిలీ మద్యం తయారు చేసే కేంద్రాలలో పనిచేసే కూలీలను కేసులో పెట్టారు తప్ప అసలు సూత్రధారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులతో పాటు 3వేల మంది మహిళలు పాల్గొన్నారు.

మిట్స్ లో టబులూ అనే మొబైల్ యాప్ ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలో ని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె డీమ్డ్ యూనివర్సిటీ నందు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న షేక్ ఇమ్రాన్ (సైబర్ సెక్యూరిటీ), జి తనూజ్ (ఈ సి ఈ), ఎస్.చైతన్య (మెకానికల్), బి. నవీన్ కుమార్ (సి ఎస్ టి) మరియు మూడవ సంవత్సరం ఈ సి ఈ చదువుతున్న పి. అహమ్మద్ అఫ్రహాన్ , సయ్యద్ జునైద్ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి భోజన సంస్కృతిలో కొత్త మార్పులకు దారి తీస్తూ " టబులూ అనే మొబైల్ యాప్ ప్రారంభించినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి యువరాజ్ తెలిపారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులు సమీపంలోని రెస్టారెంట్లను ఎంపిక చేసుకొని ముందుగానే టేబుల్ బుక్ చేసుకోవచ్చు. దీని ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు కస్టమర్ అనుభవం మరింత మెరుగవుతుంది. టబులూ యాప్ అనేక ప్రముఖ రెస్టారెంట్ వ్యాపారాలతో టైఅప్ చేసుకొని వారికి డిజిటల్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ అందజేస్తోంది. దీని ద్వారా రెస్టారెంట్ యజమానులు తమ బుకింగ్‌లు, ఆర్డర్‌లు, కస్టమర్ ఫీడ్‌బ్యాక్‌ను సులభంగా నిర్వహించుకోగలరు. ఈ డిజిటల్ యాప్ ను తయారు చేయడానికి డాక్టర్ చొక్కనాథన్, డాక్టర్ రాజశేఖరన్, డాక్టర్ గంగా దేవి, డాక్టర్ జి.నాగ శ్వేత, వి.రిజ్వాన్ సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐ ఈ ఈ ఈ కోఆర్డినేటర్ డాక్టర్ సి కుమార్, డాక్టర్ పి రామనాథన్, డాక్టర్ కే.దినేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో జీఎస్టీ క్యాంపెయిన్

విశాలాంధ్ర- పీలేరు :-పీలేరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ల సమక్షంలో జీఎస్టీ క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించారు హోమియోపతి సుదీర్ఘ వ్యాధులు వాడే వారికి జీఎస్టీ రేట్లు 0% నుండి 5% కు తగ్గించబడిందని ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు

రాయితీ శనగలను పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ప్రస్తుత రబీ సీజన్‌లో సాగుకు అవసరమైన రాయితీ శనగ విత్తనాలను ప్రభుత్వం రైతులకు సకాలంలో పంపిణీ చేయడం ద్వారా వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మాడిశెట్టి శివ కుమార్ కోరారు. ఈ మేరకు మాడిశెట్టి సోమవారం మండల వ్యవసాయ అధికారి సుజన కుమారిని కలిసి వినతి చేశారు. శనగ విత్తనం వేసేందుకు రైతులు సిద్ధపడుతున్నారని శివకుమార్ గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో 40 శాతం రాయితీపై శనగలను కర్షకులకు సకాలంలో పంపిణీ చేసిన విషయాన్ని ఏవో దృష్టికి తెచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం రాయితీని తగ్గించి 25 శాతంతో ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ ఆమేరకు సకాలంలో పంపిణీ జరగలేదని దీంతో రైతులు అధిక మొత్తం చెల్లించి ప్రైవేటు వ్యాపారుల వద్ద కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్లో సెనగలు క్వింటా ధర రూ 6 వేలు ఉండగా ప్రభుత్వం రూ 5850 కి ఇవ్వాలని నిర్ణయించడం కర్షకులను దగా చేయడమేనని ఆయన అగ్రహ వ్యక్తం చేశారు. రాయితీ శనగలను సకాలంలో, రైతులకు అవసరం ఉన్న మేరకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సిపిఆర్‌పై అవగాహన..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక పీహెచ్‌సి ఆధ్వర్యంలో సోమవారం సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రమాదంలో ఉన్న వ్యక్తికి ధైర్యం చెప్పడం, సిపిఆర్ యొక్క ప్రాముఖ్యత, విలువైన ప్రాణాన్ని రక్షించడం వంటి అంశాలపై వైద్యులు సుల్తాన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిశంకర్ రాజు, సూపర్వైజర్ ఓబులేసు, ఫార్మాసిస్టు రామకృష్ణతో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.అంతకుముందు వైద్యులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

ఎస్పీని కలిసిన పుత్తా..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: జిల్లా ఎస్పిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నచికేత్ విశ్వనాథ్‌ను సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుత్తా ఎస్పిని దుశ్యాలువతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం జిల్లాలోని తాజా పరిస్థితిలపై పుత్తా ఎస్పితో చర్చించినట్లు సమాచారం.

టపాసుల దుకాణాల నిబంధనల అమలుకై డిమాండ్

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు టపాసులు కొనుగోలు చేసేందుకు వీలుగా ఎర్రగుంట్ల ప్రాంతంలో 17 దుకాణాలకు అనుమతులు లభించాయి. ఇందులో ఎర్రగుంట్లలో 15 చిలమాకూరులో 1 కళమల్ల గ్రామంలో 1 చొప్పున టపాసుల దుకాణాలు ఏర్పాటు కానున్నాయి. ఇందులో 14 మంది పాత వ్యాపారులు తమ దుకాణాల అనుమతులు పునరుద్ధరించుకోగా మరో ముగ్గురు కొత్తవారు దుకాణాల ఏర్పాటుకు అనుమతులు పొందడం గమనార్హం. కాగా టపాసుల తయారీ కేంద్రాల్లో వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఇక్కడి అధికార యంత్రాంగం దుకాణాల ఏర్పాటు, నిర్వహణ, ధరలు వంటి అంశాల్లో ఏ మేరకు నిబంధనలు అమలు చేస్తారో చూడాల్సి ఉందని పలువురు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు నిబంధనలు అమలు చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సంగతి విధితమే.

2250 క్వింటాళ్ల రాయితీ శనగలను సిద్ధం..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ప్రస్తుత రబీ సీజన్‌లో సాగుకు అవసరమైన బుడ్డ శనగలను రాయితీ ధరపై రైతులకు అందించేందుకు వీలుగా ప్రస్తుతం 2250 క్వింటాళ్లు సిద్ధం చేశామని ఎర్రగుంట్ల మండల వ్యవసాయ అధికారి సుజన కుమారి తెలిపారు. విత్తనాలు క్వింటా పూర్తి ధర రూ 8200 కాగా రైతులకు 25 శాతం రాయితీతో అంటే రూ 5875కు ప్రభుత్వం పంపిణీ చేయనుందని ఆమె వివరించారు. ఒక్కో రైతుకు గరిష్టంగా 25 కిలోల తో కూడిన 5 బస్తాలు అందజేస్తామని సుజన కుమారి తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులపూర్తి వివరాలను రైతు సేవా కేంద్రాల్లో నమోదు ప్రక్రియ త్వరలో ప్రారంభించి ఆమెరకు వారి నుండి పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నకల్లను స్వీకరిస్తామని, అనంతరం ఉన్నతాధికారుల ఆదేశానుసారం పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని వ్యవసాయ అధికారి వివరించారు. కాగా మరో 2 వేల క్వింటాళ్లు బుడ్డ శనగలు అవసరం అవుతాయని భావించి ఆ మేరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని సుజన కుమారి తెలిపారు.

సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-కడప: సాధారణంగా క్లుప్తంగా సి.పి.ఆర్ అని పిలువబడే కార్డియో పల్మోనరీ రీససిటేషన్ పై ప్రజలకు అవగాహన కలిగించాలని రాష్ట్ర మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల కార్యాలయాల నుండి వచ్చిన ఆదేశాలను అనుసరించి చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీకర్ ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కార్డియో పల్మోనరీ రీససిటేషన్ పై డెమోనిస్ట్రేషన్ కార్యక్రం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో ఏటా గుండె ఆగిపోవడం లేదా మెదడుకు రక్తసరఫరా ఆగిపోవడంవల్ల వేలసంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. అయితే వీటిలో చాలా మరణాలు మనం నివారించడానికి వీలైనవిగా వుంటాయి. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు లేదా మెదడు మరియు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రసరణ చేయలేనంత అసమర్థంగా కొట్టుకున్నప్పుడు దగ్గరలో ఉన్న ఎవరైనా రోగికి సి.పి.ఆర్ చేయడంద్వారా గుండె లేదా మెదడు యొక్క చర్యలను పునరుజ్జీవింపచేయవచ్చు. గుండె ఆగిపోయి కొనఊపిరితో ఉన్న ఏవ్యక్తినైనా చూసినపుడు చుట్టుపక్కలఉన్న సి.పి.ఆర్ గురించి తెలిసిఉన్న వ్యక్తులు ఉన్నయెడల సదరు వ్యక్తిని ప్రమాదంనుండి కాపాడటానికి అవకాశాలు మెండుగా ఉంటాయి. సి.పి.ఆర్ శరీరమంతా ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని కదిలించడం ద్వారా మెదడు దెబ్బతినకుండా మరియు మరణాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి సాధారణ పౌరులకు సి.పి.ఆర్ గురించి అవగాహన కలిగించడం ద్వారా ఈ వారియొక్క నైపుణ్యాన్ని పెంపొందించి మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని డాక్టర్ లక్ష్మీకర్ తెలియజేశారు. అనంతరం స్థానిక స్టాఫ్ నర్స్ బ్యూలా ప్రజలకు మరియు నర్సింగ్ విద్యార్థులకు సి.పి.ఆర్ చేయవలసినపద్ధతిని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో మంత్రి

విశాలాంధ్ర-రామాపురం: కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం నీలకంఠరావుపేట పంచాయతీ ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో. సోమవారం నూతనంగా నిర్మించిన అంబికా ఫ్యామిలీ రెస్టారెంట్ ను. బండి అన్నయ్య. ఎం.ఎల్.వెంకటరామిరెడ్డి ఆహ్వానం మేరకు రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రికి హెూటల్ యజమాని అన్నయ్య నాగేంద్రప్రసాద్. ఎం.ఎల్. వెంకట్రామిరెడ్డి ప్రసాద్ రెడ్డి. మంత్రికి శాలవాపూలమాల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు అన్నయ్య నాగేంద్రప్రసాద్ ఎం.ఎల్. వెంకట్రామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, బొమ్మిశెట్టి శివ, అంబిక ఫ్యామిలీ రెస్టారెంట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలో సోమవారం 2025 మెగా డీఎస్సీలో ఎంపికై మండలానికి కేటాయించబడిన 23 మంది నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను మండల విద్యా అధికారులు ఎంఈఓలు నాగరాజు, శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా గాలివీడు మండలం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ తరపున నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. మంచి బోధన అందించే ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకుంటారని గుర్తుకు చేశారు.అలాగే,సాంకేతికతను వినియోగించి ఉత్తమ బోధన అందించాలని సూచించారు. ఉపాధ్యాయుల సేవా సంబంధిత లేదా ఇతర సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్టీయూ సీనియర్ జిల్లా నాయకులు కె.రామకృష్ణా రెడ్డి, జిల్లా నాయకులు టీ.వెంకటరమణా రెడ్డి, జిల్లా మైనారిటీ కన్వీనర్ మున్వర్ భాష,జిల్లా కౌన్సిలర్ చంద్రశేఖర్,మండల అధ్యక్షుడు కె.కృష్ణారెడ్డి, సహాధ్యక్షుడు జిట్టా నాగరాజు, ప్రధాన కార్యదర్శి బి.వి.ఆర్.నాయక్, ఆర్థిక కార్యదర్శి కె.నాగేశ్వర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కడప జిల్లా స్కౌట్ మాస్టర్లకు అభినందనలు

విశాలాంధ్ర-కడప వైవీయూ: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ ట్రైనింగ్ సెంటర్, పచ్చిమర్హి, మధ్య ప్రదేశ్ రాష్ట్రం మే నెలలో హిమాలయ వుడ్ బ్యాడ్జి ఫర్ స్కౌట్ మాస్టర్ క్యాంప్ లో కడప జిల్లా నుంచి ముగ్గురు స్కౌట్ మాస్టర్లు బీ.ఖాదర్ భాష (స్కూల్ అసిస్టెంట్ - గంగిరెడ్డి పల్లి), యం.వెంకట సుబ్బయ్య (స్కూల్ అసిస్టెంట్ - చెన్నూరు), జె.బాల సుందరం (స్కూల్ అసిస్టెంట్ - పూసలవాడ) పాల్గొని వివిధ రకాల కార్యక్రమాలలో ప్రతిభ కనబరచడం జరిగినది అంతేకాకుండా వివిధ అంశాలపై, శిక్షణలపై వారి ప్రతిభను చూపెట్టారు. నేడు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యాలయం వేదిక గా జిల్లా నుంచి వెళ్ళిన ముగ్గురు ఉత్తీర్ణత పొందినందున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహ రావు వారికి సర్టిఫికెట్లను మరియు పచ్చిమెంట్, ఎస్ఓసి స్కౌట్ శ్రీనివాసరావు, ఎస్టిసి గైడ్స్ ఉమాదేవి బిట్స్ను ప్రధానం చేశారు. జాతీయస్థాయిలో జరిగే ఈ క్యాంపును విజయవంతంగా పూర్తి చేసుకొని మంచి ఉత్తీర్ణత పొంది రాష్ట్రానికి విచ్చేసినందున కార్యదర్శి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల స్కౌట్ మాస్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి

విశాలాంధ్ర-కడప: అధిక ఫీజులు వసూలు చేస్తున్నా బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చెయ్యాలని కోరుతూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం కడప కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యల-పరిస్కార వేదికలో జాయింట్ కలెక్టర్ అధితిసింగ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ.ఖాజీపేట మండల పరిధిలో బీరం శ్రీధర్ రెడ్డి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, కడప నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలలో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా నాయకులు వేణు, యశ్వంత్ పాల్గొన్నారు.

డిజె సౌండ్ వాహన యజమానులతో ఎస్సై సమావేశం



విశాలాంధ్ర- రాయచోటి రూరల్: రాయచోటి మండలం,రాయచోటి టౌన్ పరిధిలోని వివిధ డీజే సౌండ్ సిస్టమ్ యాజమానులు మరియు యూనియన్ సభ్యులతో పట్టణ పోలీస్ స్టేషన్‌లో రాయ చోటి అర్బన్ ఎస్ఐ-1 విష్ణువర్ధన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై వారితో మాట్లాడుతూ రాయచోటి పట్టణ పరిధిలో జరిగే ఏవైనా పబ్లిక్ కార్యక్రమాలు, ఉత్సవాలు, పెళ్లిళ్లు లేదా జాతరల సమయంలో డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలనుకుంటే, ముందుగా పోలీసు విభాగం నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని డిజె సౌండ్ యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా మైక్ పర్మిషన్ కోసం రాయచోటి డి.ఎస్.పీ. కార్యాలయం ద్వారా తగిన అనుమతి పొందిన తరువాత మాత్రమే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అలాగే రాత్రి వేళల్లో జరిగే డీజే ప్రోగ్రామ్స్ సందర్భంలో రాత్రి 10.00 గంటల తరువాత శబ్ద స్థాయిని తగ్గించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సౌమ్యంగా కార్యక్రమాన్ని కొనసాగించాలని, శబ్ద కాలుష్యం నియంత్రణ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. పోలీసు అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు- అదనపు ఎస్పీ వెంకటాద్రి

విశాలాంధ్ర-రాయచోటి:అన్నమయ్య జిల్లా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో ఏమాత్రం అలసత్వం చూపకూడదని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి పోలీసు అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించడమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది. అదనపు ఎస్పీ వెంకటాద్రి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత నిస్తూ వేగంగా విచారణ జరిపి సమస్యలను పరిష్కరించనున్నామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రానికి రాలేక పోయిన ప్రజలు తమ ఫిర్యాదులను దగ్గరలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు లేదా సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఇవ్వవచ్చని తెలిపారు. ఆ కార్యాలయాల్లో స్వీకరించిన ఫిర్యాదులను కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కింద పరిగణించి, సకాలంలో న్యాయం అందించనున్నట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు.

బాధిత కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ అండ ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సిఎం రిలీఫ్ ఫండ్ బాధిత కుటుంబాలకు అండ అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మల్లు అంజలికి 20,000, మాధవరంపోడు హరిజనవాడకు చెందిన మారే రామలక్ష్మమ్మకు 30,786, శెట్టిగుంట గ్రామానికి చెందిన ఉప్పరపాటి వెంకటేశ్వరరావుకు 39,084 వేల రూపాయలు మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను తీసుకుని స్వయంగా బాధితుల నివాసాలకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి చెక్ లను అందరి సమక్షంలో అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యపరంగా ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి,గండా సుబ్బరామిరెడ్డి,కంచిరాజు రామరాజు,మునిపెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఉపాధ్యాయులకు స్వాగతం

విశాలాంధ్ర - సుండుపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో టీచర్లుగా నియామకం అయిన ఉపాధ్యాయులను స్వాగతం పలికినట్లు ప్రధాన ఉపాధ్యాయుడు సయ్యద్ అబీదుల్లా తెలిపారు. సోమవారం మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాలకు కొత్త టీచర్లు ఇమానుల్లా,శివాజీ నాయక్, మునవర్ రసూల్, బస్సు ఖాన్‌లు రావడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, వారిని ప్రయోజకులను చేసి ప్రభుత్వ బడులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మైనార్టీ రాష్ట్ర కో కన్వీనర్ ఆరిఫుల్లా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేము సైతం ఆధ్వర్యంలో అనాధ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఒంటిమిట్ట దేవాలయం వద్ద యాచిస్తూ అనారోగ్యంతో కడప రిమ్స్ హాస్పిటల్ లో మరణించిన కుమారస్వామి అనే 55 సంవత్సరాల అనాధ వ్యక్తికి అంత్యక్రియలు నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధి అయ్యావారయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తికి బంధువులు ఎవరు లేనందున అంత్యక్రియలు చేయుటకు ఎవరూ లేక పోవడంతో ఒంటిమిట్ట సిఐ బాబు విజ్ఞప్తి మేరకు మేమే ఆత్మ బంధువులమై, కడప మోచంపేటలోని హిందూ స్మశాన వాటిక యందు సాంప్రదాయక ప్రకారం,అంత్యక్రియలు చేశామని తెలిపారు. ఎంతో మంది కుటుంబాల నుండి వేరే ప్రాంతాలలో యాచిస్తూ అనారోగ్యాలతో మృతి చెందడం బాధాకరమని తెలిపారు. ఈ పుణ్య కార్యక్రమంలో, హెడ్ కానిస్టేబుల్ అయ్యవారయ్య, రాము, రామరాజు, గురవయ్య, షామియానా సురేష్, మణికంఠ, పుల్లయ్య, శివరాం, పాల్గొన్నారు.

వేంపల్లి సమీపంలో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడండి : సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : వైయస్సార్ కడప జిల్లా వేంపల్లి మండలం కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాములూరు రెవెన్యూ పంచాయతీలోని 513 సర్వే నెంబర్ నందు కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని సుమారు 8 ఎకరాలు వేంపల్లికి చెందిన వ్యక్తి దురాక్రమణ నుండి కాపాడాలని సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడును సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ అయిన వేంపల్లి పట్టణానికి కూత వేటు దూరంలో కూడా లేని కోట్ల విలువజేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు వేంపల్లికి చెందిన ఒక వ్యక్తి ప్రయత్నిస్తున్నాడని అడ్డుకోవడానికి ప్రయత్నించిన గ్రామస్తులపై అధికారులపై తనకు అధికార పార్టీ నేతలు అండదండలు ఉన్నాయని బెదిరింపులకు దిగుతున్నాడని వారు ఆరోపించారు. గత ప్రభుత్వంలోనే వేంపల్లి పట్టణానికి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఎవరికి సాగు భూమి కేటాయింపులు పూర్తిగా ప్రభుత్వం నిషేధించిందని వారు గుర్తు చేశారు. భవిష్యత్తులో వేంపల్లి మున్సిపాలిటీగా మార్పు చేసినట్లయితే ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ స్థలాలు రిజర్వు చేయబడతాయని వారన్నారు. పైగా సదరు పాములూరు గ్రామ ప్రజలకు జీవాలు మేయడానికి అవసరమైన గ్రామస్తులు మొట్టుకుంటున్న పట్టించుకోకుండా ఆక్రమించుకోవడం అధికారులు చోద్యం చూస్తున్నారని వారు విమర్శించారు. పేదవాడు జానా జాగా, ఒక ఎకరా భూమి సాగు చేసుకుంటే ఆగమేఘాలమీద కేసులు పెట్టె రెవిన్యూ పోలీస్ యంత్రాంగం కోట్ల విలువ చేసే భూమి కబ్జాకు గురవుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవాలని వారు ప్రశ్నించారు. ఆక్రమణ మొదలుకొని నేడు వంట సాగు చేసే వరకు రెవెన్యూ అధికారులకు ప్రతి సందర్భంలోనూ ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామదర్శిని నందు గ్రామస్తులు వేంపల్లి తహసీల్దారు కు ఫిర్యాదు చేశారు. అయిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఏకంగా పంట సాగు చేశారు. దీంతో ఆయన రెచ్చిపోయి దళిత విఆర్ఓ ను బెదిరిస్తూ కబ్జాకు సహకరించాలని హుకుం జారీ చేస్తున్నారు. స్థానిక తహసిల్దార్ కు పులివెందుల ఆర్డీవోకు సిపిఐగా తాము ఫిర్యాదు చేసిన ఫలితం కనిపించలేదు.. తాను అధికార పార్టీ నేతను అని చెప్పుకుంటూ అధికారులను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది.. తక్షణమే పాములూరు రెవిన్యూ పొలంలోని 513 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడి ప్రభుత్వ స్థలమని సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేని యెడల అర్హులైన పేదలకు సిపిఐ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా సమితి సభ్యులు వి భాస్కర్ జి నాగేశ్వరరావు పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె ఎంపీడీవోగా వెంకటసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె:సంబేపల్లె మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టి.వెంకట సుబ్బారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చింతకొమ్మదిన్నె మండలం పనిచేస్తూ పదోన్నతిపై సంబేపల్లె ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన రామచంద్ర కుప్పం డిడిఓగా పదోన్నతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అధికారుల సమన్వయంతో మండల పరిషత్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. మండల స్థాయి అధికారులు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

రైతుసూరం శ్రీదేవికి జాతీయ స్థాయి గౌరవం

విశాలాంధ్ర-రామాపురం : మండలం నల్లగుట్టపల్లి పంచాయతీ. కొత్తపల్లెకు చెందిన సూరం శ్రీదేవి మహిళా రైతు జాతీయ స్థాయిలో ఢిల్లీలో శనివారం నిర్వహించిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, వ్యవసాయ రంగంలో విశిష్ట సేవలు అందించిన రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రధాని నరేంద్ర మోదీ గౌరవించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ,అన్నమయ్య జిల్లా రామాపురం మండలం, నల్లగుట్టపల్లి గ్రామం కొత్తపల్లెకు చెందిన మహిళా రైతు సూరం శ్రీ దేవి ప్రకృతి వ్యవసాయంలో సాధించిన విశేష విజయాలకు గుర్తింపుగా జాతీయ పురస్కారం లభించింది. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన నేషనల్ రూరల్ లైవ్లీహుడ్స్ మిషన్ కింద శ్రీదేవి ఈ గౌరవం లభించింది. ఆమె పర్యావరణ అనుకూలమైన సాగు విధానాలపై గ్రామీణ మహిళలకు శిక్షణ ఇవ్వడం ద్వారా సుస్థిర వ్యవసాయాన్నిప్రోత్సహిస్తున్నారు.అధికారులు తెలిపినదాని ప్రకారం శ్రీదేవి కృషి వల్ల స్థానిక రైతుల్లో ఉత్పాదకత పెరగడమే కాకుండా రసాయనాలపై ఆధారపడటం తగ్గింది. ఆమె నాయకత్వం వల్ల అనేక మంది మహిళలు ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరించి పర్యావరణానికి మేలు చేస్తూ, తమ జీవనోపాధిని మెరుగుపరుచుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ శ్రీదేవీ త్యాగం, కృషిని ప్రశంసిస్తూ ఆమె సేవలు భారత గ్రామీణ మహిళల శక్తి, సహనానికి ప్రతీక" అని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న జాతీయ లక్ష్య సాధనలో ఇలాంటి ఆదర్శ మోడల్స్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకట మోహన్ పలు గ్రామీణ అభివృద్ధి అధికారులు శ్రీదేవి అభినందిస్తూ, ఆమె గౌరవం రాష్ట్రానికి మరింత ప్రతిష్ట తీసుకువచ్చిందని పేర్కొన్నారు. రామాపురం ఆర్ బి కె నందు జరిగిన అభినందన సభలో మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్.పాల్గొని శ్రీదేవి కి సన్మానించారుసందర్భంగా ఆయన శ్రీదేవి మోడీ చేత ప్రశంసా పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. శ్రీదేవి శాల్వాతో ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి. పలువురు నాయకులు మండల వ్యవసాయ అధికారిని వై నాగమణి .ప్రకృతి వ్యవసాయ మండల మాస్టర్ ట్రైనర్ మధుకర్, మోడల్ మేకర్ సదాశివరెడ్డి సూరం వెంకటరామిరెడ్డి సుధాకర్ కదిరినిషా రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

కడప జిల్లా ఉల్లి రైతులను ఆదుకోవాలి :ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

విశాలాంధ్ర-కడప రూరల్ : రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్‌లు అక్టోబర్ 13 - 2025 సోమవారం కడప నగరం రైతు సంఘం జిల్లా కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 15 వేల ఎకరాలలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, ఉల్లి పంట కోతకు వచ్చిన దశలో ఉల్లిగడ్డల ధరలు అమాంతం పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడి నప్పుడు కడప, కర్నూలు జిల్లాలలో రైతు సంఘం నాయకులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఉల్లి రైతుల పక్షాన ఉద్యమాలను చేసిన పిమ్మట రూ.1200 మద్దతు ధరతో కర్నూలు, కడప జిల్లాలోని కమలాపురం, మైదుకూరు మార్కెట్ యార్డులలో కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసి కర్నూలు మార్కెట్ యార్డులో కొద్దిరోజులు తరువాత కొనుగోలును నిలిపివేయడం జరిగింది, కమలాపురం, మైదుకూరు మార్కెట్ యార్డులలో కొనుగోలు చేస్తామని కొనుగోలు నియమ నిబంధనల పేరుతో ఫ్లెక్సీ బోర్డులను కూడా వేసి ఒక్కరోజు కూడా కొనుగోలు చేసిన దాఖలాలు లేవని తత్ ఫలితంగా కర్నూలు, కడప జిల్లాలలో రైతు సంఘం ఉల్లి రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం హెక్టారుకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం అందిస్తామని ప్రకటన చేయగా ఉల్లి రైతులు తమ నష్టాలు కొంతమేరైనా తగ్గుతాయని భావించగా, కర్నూలు, కడప జిల్లాలలో ఒకే రకమైన ఉల్లి పంటను సాగు చేయగా కడప జిల్లాలో సాగుచేసిన ఉల్లి పంట వెరైటీ రకమని ఆ పంటకు నష్టపరిహారం అందించడానికి కుదరదని చావు కబురు చల్లగా చెప్పినట్లుగా కడప జిల్లా ఉల్లి రైతులకు తీవ్రమైన అన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం చాలా దుర్మార్గకరమని, ఏ నివేదికల ద్వారా కడప జిల్లాలో పండించిన పంట వెరైటీ రకమని గుర్తించడం జరిగిందన్నారు. ఉల్లి రైతులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తా ఉంటే జిల్లాలోని ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నామని ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, బాధ్యతాయుతమైన జిల్లా ప్రజా ప్రతినిధులు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి జిల్లాలో ఉల్లి సాగుచేసిన ప్రతి ఎకరానికి నష్టపరిహారం అందే విధంగా ప్రకటన చేయించవలెనని లేనిపక్షంలో ఉల్లి రైతుల పక్షాన కడప జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కమలాపురం నియోజకవర్గ కార్యదర్శి జి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.